


మీసేవలో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




రైతుబంధును హేతుబద్ధీకరించాలి...

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 25 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- గురువారం 25 జనవరి 2024




## కనబడుట లేదు

గోల్కొండ తులసి రామ్

వయస్సు 17 సంవత్సరాలు తప్పిపోయినాడు

సెల్ : 7780368501, 7993591732, 9848215603








# తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

- దామగూడెం ఫారెస్ట్ లో 1174 హెక్టార్ల భూముల బదిలీ
- సీఎం రేవంత్ రెడ్డితో తూర్పు నావికా దళం అధికారుల భేటీ

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** భారత నావికా దళం తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకుంది. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ ను ఉపయోగిస్తుంది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్ ఏర్పాటు చేయనుంది. దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లన్నీ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్

వివరాలు 2లో

# లోకసభ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి: కేటీఆర్



**పిసిడబ్ల్యూ న్యూస్/కరీంనగర్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పొరేటర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ భేటీ అయ్యారు.సోషల్ మీడియా వారియర్స్ తో సమావేశం అయ్యేందుకు కరీంనగర్ కు వచ్చిన ఆయన తొలుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, బీఆర్ఎస్ జిల్లా, నగర అధ్యక్షులు జీవీ రామకృష్ణ, చల్ల హరిశంకర్ లతో కలసి సమావేశమయ్యారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై కన్నువేసి ప్రజల పక్షాన పోరాడాలని కేటీఆర్ అన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి: సీఎంకి బండి సంజయ్ లేఖ..

**పిసిడబ్ల్యూ న్యూస్/కరీంనగర్:** కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదలకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని లేఖలో కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు కావస్తున్నా సర్పంచుల పెండింగ్ బిల్లులపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచుల పెండింగ్ బిల్లులను అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చిన మీరు ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం శోచనీయం అని బీజేపీ ఎంపీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సర్పంచుల సంఘం ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారిమళ్లించింది అని ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్ బిల్లుల కారణంగా రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

# సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

- ఇండస్ట్రీయల్ క్లస్టర్స్ పెంచుతాము - యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాము - సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేస్తాం - వెండర్స్ డెవలప్ మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క




**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం..ఇందిరమ్మ రాజ్యంలో సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్ మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు టూరిజం ప్లాజాలో నిర్వహించిన వెండర్స్ డెవలప్మెంట్ కార్యాక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం దిశగా గత ప్రభుత్వ పెద్దలు ప్రణాళిలు రచించి.. అందుకు అనుగుణంగా వ్యవస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. నాడు వేసిన బలమైన పునాదులపై నేడు దేశం పురోగమిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఉత్పత్తి రంగం, పంచవర్ష ప్రణాలికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే సువిశాలమైన భారతదేశ ఆర్థిక పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలోకి అడుగుపెట్టిన బహుళ జాతి సంస్థలు మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ను మింగేశాయని అన్నారు. సంపద మొత్తం ఒకేచోట పోగుపడ్డం ప్రజాస్వామ్యానికి, సమాజానికి ఏ మాంత్రం మంచిది కాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగ, ఉపాధి కల్పన, సమానత్వం, సామాజిక న్యాయం, వృద్ధిరేటు పెరగడానికి సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీల వల్ల సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ–ఉపాధి కల్పన అనేవి భూతద్దం పెట్టి వెతికి చూసినా కనిపించవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బహుళజాతి సంస్థలతో అభివృద్ధి సాధ్యం అన్నది గోబెల్స్ ప్రచారం మాత్రమేననే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ను పెంచుతామని, ప్రభుత్వ పరంగా ప్రోత్సహకాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఇండస్ట్రియల్ క్లస్టర్స్ పెంచి యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, మేధోపరంగా సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ–ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. దీనివల్ల దేశ వృద్ధిరేటు పెరుగుతుందని అన్నారు. వనరులు సమానంగా పంచి, సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేయడం తోనే సమసమాజ స్థాపన జరుగుతుందని తేల్చి చెప్పారు. సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వామ్యం చేయకపోతే దేశంలో అసమానతలు పెరుగుతాయన్నారు. ఇది సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామికవేత్తలకు, సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలకు మరిన్ని రాయితీలు, ప్రోత్సాహకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. కార్యక్రమం ఆనంతరం అక్కడ వివిద కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి. చంద్రశేఖర్, ఎఫ్ఈటిఎస్ఐఎ అధ్యక్షులు ఎ. భాస్కర్‌రెడ్డి, పార్థసారథి, జి.ఎ శ్రీనివాస్ మూర్తి, దీపక్‌కుమార్ శ్రీవాస్తవ, వి శ్రీనివాస్ రావు, ఎస్ఎంవి నానాజీ, ఎ.వి మురళీకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధును హేతుబద్ధీకరించాలి...

పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్: మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని హేతుబద్దీకరించాలని భావిస్తోంది, ఈ పథకం ద్వారా పేద రైతులకన్నా భూస్వాములకే ఎక్కువగా మేలు చేస్తుందనే భావన ప్రజల్లో బలంగా ఉండటంతో, ఈ పథకాన్ని హేతుబద్ధీకరించి రైతుభరోసాగా పేరు మార్చి కౌలు రైతులందరికీ ఈ సంవత్సరం జూన్ నుండి వర్తింపజేయానేది ప్రభుత్వ ఆలోచన. దీని సాధ్యాసాధ్యాలను ఓసారి పరిశీలిద్దాం.ప్రభుత్వ గణాంకాల ప్రకారం మన రాష్ట్రంలో సాగుకు అనువుగా ఉన్న భూమి 1 కోటి 48 లక్షల ఎకరాలు. సాగు విస్తీర్ణం ప్రతి సంవత్సరం ఒకే విధంగా ఉండదు. ఇది వర్షాలపై ఆధారపడుతుంది. సకాలంలో మంచిగా వర్షం కురిస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుంది. లేకుంటే తగ్గుతుంది. సాగు విస్తీర్ణం మన రాష్ట్రంలో గరిష్టంగా నమోదవుతుంది ఒక కోటి పదిలక్షల ఎకరాలు మాత్రమే. అంటే సాగుకు అనువుగా ఉండి పంటవేయని భూమి ప్రతి సంవత్సరం 88 లక్షల ఎకరాలకు సైతం రైతుబంధు అందుతున్నది.

### వీరికి రైతుబంధు వద్దు!

గతంలో ప్రభుత్వం ఒక కోటి 48 లక్షల ఎకరాలకు సంవత్సరానికి రెండు సార్ల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం కింద చెల్లించిన మొత్తం 14,300 కోట్లు. ఇందులో సాగుచేయని భూముల రైతులకు ఇచ్చింది రూ. 3,300 కోట్లు సాగు చేసి పంటపండించిన వారికి, సాగు చేయక ఎలాంటి పంట పండించని వారికి సమానంగా రైతుబంధు ఆర్థిక సహాయం అందించడం ఎంతవరకు సమంజసం? అసలు సాగుచేయని భూములకు ఆర్థిక సహాయం ఎందుకివ్వాలి? సాగుకు అనువైన భూమి ఉండి కూడా సాగుచేయని ఈ భూ స్వాములంతా పెద్ద భూకమతాలు కలిగివున్న వ్యాపారవేత్తలు, ఉన్నత ఉద్యోగస్థులు, ఎన్ఆర్ఐలు, వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చుకున్న బడా భూస్వాములు. నిజానికి వీరికి రైతుబంధు అవసరమే లేదు!నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని ఎకరాకు 15 వేలు ఇవ్వాలని




నిర్ణయించింది. ఈ లెక్కన రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 43 లక్షల ఎకరాలకు సాలీన అందించాల్సిన ఆర్థిక సహాయం రమారమి 21,450 కోట్ల వరకు ఉంటుంది. ఇందులో సాగుకు అనువుగా ఉండి సాగుచేయని 33 లక్షల ఎకరాల భూమికి సాలీన ఎకరాకు 15 వేల చొప్పున రాష్ట్ర ఖజానాపై పడే భారం రూ. 4,950 కోట్లు. వీరి లెక్కలు తీసి వీరికి రైతుబంధు ఆర్థిక సహాయాన్ని రద్దు చేస్తే అప్పుడు ప్రభుత్వంపై 16,500 కోట్ల భారం తగ్గుతుంది.

### సన్నకారు రైతులను దెబ్బతీయొద్దు

రాష్ట్రంలో అర ఎకరం నుండి ఐదు ఎకరాల లోపు భూకమతాలు కలిగి వున్న రైతులు రమారమి 53 లక్షలు. మొత్తం రైతుల్లో వీరి శాతం 91. వీళ్లంతా బడుగు బలహీన వర్ణాలవారు. వీరికి గతంలో అందిన, ప్రస్తుతం అందబోతున్న ఆర్థిక సహాయం నామమాత్రంగానే ఉండబోతుందని చెప్పవచ్చు. ఎందుకంటే రాష్ట్రంలో ఒక ఎకరంలోపు వ్యవసాయభూమి కలిగివున్న రైతులు 18 లక్షల మంది. వీరికి గతంలో అందిన ఆర్థిక సహాయం సాలీనా రూ. 415 కోట్లు, రెండెకరాల లోపు వ్యవసాయ భూమి వున్న వారి సంఖ్య 24 లక్షలు. గతంలో వీరికి అందిన ఆర్థిక సహాయం రూ. 1,292 కోట్లు. ఈ వ్యవసాయ కుటుంబాలు 90 శాతం రుణాల వూబిలో కూరుకుపోయినట్లు అనేక పరిశోధనలు తెలుపుతున్నాయి. ఒక్కో కుటుంబం సగటు అప్పు లక్ష రూపాయలకు పైగానే ఉన్నట్లు అంచనా. వీళ్లంతా సన్నచిన్నకారు రైతులే. రాష్ట్రంలో ఒకటి రెండు గుంటల భూకమతాలు కలిగివున్న దళిత కుటుంబాలు లక్షల్లోనే ఉన్నాయి. వీరికి అందుతున్న ఆర్థిక సహాయం నామమాత్రమే. పైగా భూమి లేని వారు ఎంతోమంది ఉన్నారు. అందుకే రైతు అంటే భూ యజమాని కాదు సాగుచేసే వాడే యజమాని అని ఈ పథకాన్ని సాగుదారులైనటువంటి కౌలు రైతులందరికీ ఇవ్వాలనే వాదన గత కొంతకాలంగా వినిపిస్తోంది. దీనిని లోతుగా పరిశీలించాలి.ఎందుకంటే, మనరాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో 91 శాతం మంది రైతులు బడుగు బలహీన వర్గాల వారే. వీరిలో అత్యధికులు రమారమి 80 శాతం మంది రైతులు తమకున్న చిన్న కమతాల ద్వారా వ్యవసాయం గిట్టుబాటు కాక తమ భూములకు గ్రామంలోని ఇతర రైతులకు కౌలుకు ఇచ్చుకుని పట్టణాలకు వలస వెళ్ళి అక్కడ వివిధ పనులలో స్థిరపడి జీవితం గడుపుతున్నారు. ఇప్పటివరకు వీరికి అందిన రైతుబంధు ఆర్థిక సహాయాన్ని ఆపివేసి రైతు భరోసా పేరిట కౌలు రైతులకు చెల్లిస్తే నష్టపోయేది లక్షల్లో వున్న ఈ బడుగు బలహీనవర్గాల కుటుంబాలే అన్న విషయాన్ని గమనించాలి. ఈ నేపథ్యంలో రైతుబంధు పథకాన్ని హేతుబద్దీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసంఖ్యాకంగా ఉన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు ఇరువురూ నష్టపోని విధంగా ప్రభుత్వం వ్యవహరించాలి. రాష్ట్రంలోని భూకమతాలన్నింటిని సర్వే చేసి హద్దులు పెట్టాలి. ముఖ్యంగా ప్రభుత్వ భూములను, దేవాదాయ, వక్ఫ్ భూములన్నింటిని సర్వే జేసి హద్దులు పెట్టాలి. ప్రభుత్వం అమలు జరుపుతున్న ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతుబంధు లాంటి పథకాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలు జరుగుతున్న తీరుతెన్నులపై సమగ్రమైన అధ్యయనం జరిపించే నిమిత్తం వ్యవసాయరంగ, రెవెన్యూ సిబ్బంది నిపుణులతో ఒక కమిటీని వేసి వారిచ్చే సూచనలు సలహాల ప్రకారం ఈ పథకాన్ని హేతుబద్దీకరించినప్పుడే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు సాకారమవుతాయి.

---

# హైదరాబాద్‌లో కాస్మొటిక్ ఉత్పత్తుల సంస్థ .. దేశంలోనే తొలిసారిగా రైతులకు మేలు

పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్: విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందు తోన్న హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఇటీవల దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పలు కంపెనీలతో చర్చించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. దాదాపుగా రూ. 40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ముందుకు వచ్చాయి. తాజాగా.. దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత కాస్మొటిక్ ఉత్పత్తుల సంస్థ డూసన్ రాజధాని హైదరాబాద్‌లో0 తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి ముందుకొచ్చింది. సుమారు రూ.5 వేల కోట్లతో దేశంలోనే మొదటి కాస్మొటిక్ ఉత్పత్తుల కేంద్రాన్ని స్థాపించ నున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు సెక్రటేరియట్‌లో ఆర్ అండ్ బీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు. తమ సంస్థ పెట్టుబడులపై ప్రభుత్వానికి సమగ్ర ప్రాజెక్ట్



రిపోర్ట్‌ను అందించారు. తాము కల్పించే ఉద్యో గాలు, పెట్టుబడుల ద్వారా స్థానికులకు కలిగే ప్రయోజనాల గురిం చి మంత్రికి క్లియర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.చైనా, కంబోడియా, వియత్నాం తదితర దేశాల్లో తమ సంస్థ 460 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టిందని తెలిపారు. డూసన్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధి మూన్ కీ మంత్రికి వెల్లడించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు కావాల్సిన అనుమతులు, భూ కేటాయింపులు, రాయితీల గురించి డూసన్ కంపెనీ ప్రతినిధులు మంత్రితో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సంస్థ స్థాపన ద్వారా డైరెక్ట్‌గా దాదాపు 3 వేల మందికి, పరోక్షంగా మరో 4 వేల మందికి ఉద్యో గ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి దృష్టికి తెచ్చారు. సుగం ధ ద్రవ్యాలను, ఔషధ మొక్కలను రైతుల నుంచే కొంటామని.. ఉత్పత్తులను స్థానికంగా విక్రయించడంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని అని మంత్రికి వివరించారు. పరిశ్రమలకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఇస్తున్నామని మంత్రి కోమటి రెడ్డి తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక వాతా వరణం, పాలసీలు వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశం ఏర్పాటు చేసి, కంపెనీకి అనుమతులు మంజూరు చేస్తామని డూసన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

---

# మీసేవలో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు

- ఫిబ్రవరి నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలి రేషన్ కార్డుల్లో
- పేరులేని వారు, మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు
- కార్డుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన ప్రభుత్వం
- హామీలు అమలు చేసేందుకు ప్రణాళికబద్ధంగా సాగుతున్న రేవంత్
- సర్కార్ ఈ నెల 31వరకు ఈ కెవైసికి అవకాశం



పిసిడబ్ల్యూ న్యూస్/హైదారబాద్: రాష్ట్రంలోని నిరుపేద కు టుంబాల్లో అర్హత గల వారికి కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా అధికారికంగా మీ సేవా పోర్టల్ ద్వారా దరఖాస్తులను స్వీ కరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీ ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుదారుల కోసం ఫిబ్రవరి నెలాఖరులోగా అప్లికేషన్స్ తీసుకోవాలని ప్రభు త్వం నిర్ణయించింది.ఇందులో భాగం గానే ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారు ఫిబ్రవరి చివరి వా రంలో మీ సేవా ద్వారా అప్లై చేయొచ్చు.అభయ హస్తం పేరుతో మొత్తం 5 గ్యారెంటీ లకు దాదా పు కోటి పది లక్షల అప్లికేషన్లు వచ్చాయి.ఇందులో అత్యధికంగా కొత్త గా రేషన్ కార్డుల కోసం, ఇళ్ల కోసం అప్లై చేసుకున్న వారే ఉన్నారు. అర్హుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో స్క్రూటినీ చేయడం త్వరగా అయ్యే పనికా దు. దీని వల్లే రేషన్ కార్డుల కోసం అధికారికంగా మీ సేవా ద్వారా అప్లికేషన్లను స్వీకరించాలని నిర్ణయించారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో పేరు లేని వారు , మార్పులు చేర్పులకోసం కూడా మీ సేవ ద్వా రా దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర సర్కారు చెబుతోంది. ప్రజా పాలన కా ర్యక్రమంలో వచ్చిన అభయ హస్తం అప్లికేషన్స్ లో రేషను కార్డు, ధరణి త దితరాల కోసం అదనంగా మరో 19, 92,747 అప్లికేషన్లు వచ్చాయి. రేష న్ కార్డుల కోసం నే షనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసి ) ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను రూపొందించినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రం లోని పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డు అత్యంత ఉపయోగకరమైనది కావడంతో ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణ యం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా ప్రణాళిక బద్దంగా ముందుకెళ్తోంది. ఇందులో భాగం గానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ వైపు సంక్షేమ పథకాల అమలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలపై ఫోకస్ పెట్టారు .బోగస్ రేషన్ కార్డులను తొలగించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రేషన్ కార్డు ఉన్నవారు ఈ-కేవైసీ చేసుకోవాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ గత 5 నెలలుగా కొనసాగుతోంది. అయితే, రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకోవడానికి జనవరి 31 తుది గడువుగా ఉంది. అలో పు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ కార్డు ఈ కేవైసీని సులభంగానే చేసుకోవచ్చని చెబుతున్నారు.రేషన్ డీలర్లకు వద్దకు వెళ్లి ఆధార్ నంబర్ చెప్పి ,లబ్దిదారులకు చెందిన వేలి ముద్రలు నమోదు చేస్తే ఈ-కేవైసీ పూర్తవుతుందని వివరిస్తున్నారు. రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకోకుంటే వారి పేరును రేషన్ కార్డు నుంచి తొలగిస్తామని స్పష్టం చేస్తున్నారు. జనవరి 31వ తేదీ లోగా రేషన్ కార్డు, ఆధార్ నంబర్‌కు లింక్ చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం కూడా అర్హులైన పేదలకు ప్రధాన మంత్రి గరీ బ్ కల్యాణ్ అన్న యోజన స్కీమ్ ద్వారా రేష న్ బియ్యం, ఇతర సరకులు అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే రేషన్‌కార్డు ఉన్న లబ్దిదారులు ఈకేవైసి ప్రక్రియను గడువులోగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

---

## సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరిన సస్పెండ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులు...



పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద గతంలో సస్పెండ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులు బారులు తీరారు. సీఎను కలిసేందుకు వారంతా పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివచ్చారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్దకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. గత ప్రభుత్వంలో తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. చిన్న చిన్న కారణాలతో గత సర్కార్ తమను ఉద్యోగాల్లో నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును సీఎంకు విన్నవించుకునేందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి తమను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తొలగించిన దాదాపు 1500 మంది ఉద్యోగులు సీఎం ఇంటి వద్దకు తరలిరాగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారి గోడు విన్న అధికారులు ఎట్టకేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ముగ్గురికి అనుమతి ఇచ్చారు. సస్పెండ్, మెమో, జీతాలు కట్ చేయడం ఇలా చిన్న చిన్న కారణాలతో 15 వందల మందిని ఉద్యోగాల నుంచి తీసివేశారని సీఎంను కలిసి వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.


## తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కలిశారు. వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. 2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నేవీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిధులు, భూసంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ దామగూడెం ఫారెస్ట్ ప్రొటెక్షన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా చూడటం, ఇతరులను అనుమతించే ందుకు నేవీ అంగీకరించింది. ఇక్కడ నేవీ స్టేషన్‌తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్ లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులుంటారు. దాదాపు 2500 నుంచి 3000 మంది ఈ టౌన్‌షిప్‌లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్ఎఫ్ సెంటర్ పూర్తవనుంది.

## గీసుకొండ గట్టు కింద పల్లి గుట్టలపై డోల్మన్ సమాధులు

పిసిడబ్ల్యూ న్యూస్/గీసుకొండ: వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గట్టు కింద పల్లి గుట్టలపై డోల్మాన్ సమాధులను గుర్తించినట్లు ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, ఏకో ట్రావెలర్ ప్రతాప్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో వెలుగు చూసినా ఆనవాళు గురించి ఆయన ఆదివారం వెల్లడించారు. గట్టు కింద పల్లి రెండు గుట్టల్లో 2 డోరేమాన్ సమాధులు గొప్ప దిగువన భాగంలో రాక్షస గుళ్ళు ఉన్నట్టు చెప్పారు. హనుమకొండ కు చెందిన జిల్లా పురావస్తు చరిత్ర వ్యాసకర్త పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి డోల్మాన్ సమాధులు 37 ల క్రితం వాటివని చెప్పినట్టు పేర్కొన్నారు. బృహ శిల యుగానికి చెందిన మరణించిన ఆదిమా మానవులకు గుర్తుగా ఇలాంటి నిర్మాణాలు చేశారని తెలిపారు ముందుగా గుట్టపై భాగాన్ని పలకగా తోలిచి కింద చిన్న చిన్న రాళ్ళను పెట్టి పై భాగంలో పెద్ద రాతి పలకలను అమర్చారని వీటి ఎత్తు తక్కువగా ఉండడం ఆసక్తిగా మారిందని వివరించారు. ఇలాంటి డోల్మాలను స్మారక సమాధులుగా భావిస్తున్నామని, స్థానిక మూడు గుట్టలపై ఉన్న గుహాలు, నీటి వనరులు చుట్టూ అడవి కారణంగా ఆదిమానవుల నివాస ప్రాంతంగా ఉందని చెప్పారు. పురావస్తు, చారిత్రక ఆధారాలను స్థానికులు పరీక్షించుకోవాలని ప్రతాప్ కోరారు.



# అగ్రంపాడ్ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి

**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** వచ్చే నెలలో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క –. సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. ఈ రోజు ఉదయం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



### గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి

త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్‌కు సూచనలు, సలహాలను అందజేశారు.

### బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ ఓ శేషగిరి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్

**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా:** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనేఅపోహలను తొలగించే దిశగా ఇక్కడ ఉన్న బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ మనకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేస్తూనే బేసిక్ ఎడ్యుకేషన్ సాధించాలని అన్నారు. సమాజంలో మహిళలు మానసికంగా అధికంగా దృఢంగా ఉంటారని, అదే ధృడత్వంతో




ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఉన్న భవనం ఒకే రోజులో నిర్మించలేదని, పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని 3 సంవత్సరాలు కృషి చేయడం వల్ల మనం ఉన్న భవనం ప్రస్తుత రూపం సంతరించుకొందని, అదేవిధంగా రాబోయే ఐదు, పది సంవత్సరాలలో మనం ఏ స్థాయిలో ఉండాలనుకున్నామో నిర్దేశించుకుని దాని సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.ప్రతి ఒక్కరికి ప్రపంచంలో ఒకే సమయం అందుబాటులో ఉంటుందని, సమయాన్ని ఎవరైతే సమర్థవంతంగా వినియోగించు కుంటారో వారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు.జాతీయ బాలిక దినోత్సవం వేడుకలలో బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు,



బాల్య వివాహంపై చేసిన స్కిట్ ను విద్యార్థినులతో కలిసి కలెక్టర్ తిలకించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటో లు, బహుమతులను కలెక్టర్ అందజేశారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సిడబ్ల్యుసి చైర్మన్ శ్రీధర్, సిడిపిఓ లు కవిత, స్వరూప రాణి, డి.ఆర్.బి. సుగుణ, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సి.హెచ్.ఎల్ కోఆర్డినేటర్ ఉమా, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి.హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, అకౌంటెంట్ ఎం. సమత, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గోన్నారు.

# వృద్ధాప్యంలో తోడుగా నిలవండి

### - పెన్షనర్ల డైరీని ఆవిష్కరించిన డిడి




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** వృద్ధాప్యంలో ఒకరికొకరు తోడుగా నిలుస్తూ సమస్యలను అధిగమిస్తూ జీవన యానం సాగించాలని ఖమ్మం ఖజానా డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆర్థిక, ఆరోగ్య పరమైన ఇబ్బందుల్లో ఒకరికొకరు కుటుంబ సభ్యుల్లా తోడుండాలని ఆ ఐక్యతే వృద్ధాప్య ంలోను కొత్త బలాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ డైరీని, వాల్, టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సంఘాల్లో పని చేయడం ద్వారా సమాజానికి ఉపయోగం జరగడంతో పాటు వ్యక్తిగత వ్యాపకం మంచి ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయ మన్నారు. వ్యక్తులుగా కంటే సంఘటితంగా పని చేయడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం సులభమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని –సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి డి.ఎల్లయ్య, ఆడిటర్లు రవీంధర్ బాబు దు ర్గా ప్రసాద్, నగేష్,ప్రసన్న రేష్మా, పెన్షనర్స్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కె. కృష్ణమూర్తి, కోశాధికారి కె. –వెంకటేశ్వరరావు, సలహా దారులు అబ్దుల్ నయిం, అబ్దుల్ జబ్బార్, పి. సత్యనారాయణ, కె. శరత్ బాబు, జి. శ్రీనివాసరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ల సంతోష్ నివాసానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/వైరా:** వైరా బస్టాండ్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ నివాసానికి తేనేటి విందుకు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరయ్యారు . అనంతరం రామదాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఎంత కష్టపడి కృషి చేసి నా గెలుపులో కీలక పాత్ర పోషించారని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు . అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కట్ల సంతోష్ , కల్పన దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి వారి నివాసానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు , శీలం వెంకట నర్సిరెడ్డి , ఏదునూరు సీతారాములు , పొదల హరినాథ్ , గంగారావు , పల్లపు కొండలు , గుత్తికొండ వీరబాబు , పాణెం భాస్కర్ , కంభంపాటి సత్యనారాయణ , నంద్రు నాగరాజు , మల్లు రామకృష్ణ , వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి డి కే రత్నం , యామాల భాస్కర్ , రేచర్ల విశ్వనాథం , రేక్కటి సురేష్ , ఎస్కే మోషిన్ , అంబటిపూడి నాగరాజు , అంబటిపూడి పెద్దా రవి , వైరా సిఐ సాగర్ , ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి ఆత్మీయ సమేళనం

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక మాజీ శాసనసభ్యులు శ్రీ రఘునందన్ రావు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ , బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కౌన్సిలర్ గోడ రాజేందర్ , మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ సంఘసాని సురేష్ , కౌన్సిలర్ బూచేష్ యాదవ్ ,కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ , కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్ , నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్ యాదవ్, సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజు, మెదక్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ,వివిధ మోర్చాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు ,బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. .



# మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

# వారంలోగా ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించండి

### - ఎంపీడీవో వెంకటేశ్వర్లు



**పిసిడబ్ల్యూ న్యూస్/కామారెడ్డి జిల్లా :** పిట్లం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు గత ఆరు నెలలుగా డబ్బులు రావడం లేదు ఈనెల 12న పిట్లం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ లో వచ్చిన ఉపాధి హామీ కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లింపులో ఫిర్యాదులు రావడంతో జిల్లా డిఆర్డిఓ సాయన్న ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. స్థానిక పోస్టల్ శాఖ ఎస్పియం లింగొండతో నిర్వహించిన విచారణ లో పోస్టల్ శాఖ ద్వారా ఉపాధి హామీ డబ్బుల చెల్లింపునకు గాను గతంలో ఫినాకిల్ యాప్ ద్వారా డబ్బులు చెల్లించడం జరిగిందని ప్రస్తుతం ఆ యాప్ ను తొలగించడంతో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పని చేసిన కూలీలు ఆధార్ కార్డు జిరాక్స్, జాబ్ కార్డ్ జిరాక్స్, అకౌంట్ జిరాక్స్, మొబైల్ నెంబర్ పోస్ట్ ఆఫీస్ లో అందించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు వారంలోగా డబ్బులు చెల్లిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ యాదగిరి,ఏపీవో శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పిజియోథెరఫి క్యాంపుని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### -డాక్టర్ నిషాంత్



**పిసిడబ్ల్యూ న్యూస్/కురవి:** మండల కేంద్రంలో ఎంఇఓ ఆఫీస్ లో బుధవారం పిజియోథెరఫి క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి దివ్యాంగ (లోకోమోటార్, ఆర్తోపిడీక్, సెరైబరియల్పాలజీ) విద్యార్థులు సంబంధించిన దివ్యాంగ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ క్యాంపు ద్వారా దివ్యాంగ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ డాక్టర్లు నిర్వహించే క్యాంపు ద్వారా ఆరోగ్య సూత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి బుధవారం పిజియోథెరఫి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నిషాంత్ పేర్కొన్నడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్,ఐఆర్పి వీరేందర్,మంగీలాల్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యేకు మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వినతి



**పిసిడబ్ల్యూ న్యూస్/మరిపెడ:** మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సాధారణ సమావేశానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ హాజరు కావడం జరిగింది ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ కి మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కేలోతు శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నుండి25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారని వారికి చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా ఉందన్నారు. చాలామంది పిజిలు డిగ్రీలు చేసి వయోభారం మీద పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు . గత ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత కల్పిస్తాయని అనుకుంటే చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ లో వివిధ కేటగిరీల్లో పనిచేసే కార్మికులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేగా మా యొక్క ఆవేదనను గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నాగయ్య. ఉపేందర్. నాగరాజు. గణేష్. అశోక్ రెడ్డి. పద్మ. మల్లమ్మ. లచ్చమ్మ. రాములమ్మ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపెరిండెంట్, ఆర్ఎంఓలను సన్మానించిన పే బ్యాక్ సొసైటీ సభ్యులు



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** ఖమ్మం జిల్లా ప్రధాన వైద్య శాల మాత శిశు సూపరిండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డా.బుంగా బాబు రత్నాకర్ అలాగే ఆర్ఎంఓ డా.భూక్యా. రాంబాబు లను పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం. లక్ష్మణ రావు,చిలక బత్తిని కనకయ్య ఆధ్వర్యంలో ,టి ఎన్ జి ఓస్ మెడికల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పిరంగి శ్రీనివాస్ మరియు జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ మేమొంటోను అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు, కనకయ్య లు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు నిరంతరం వైద్య సేవలను అందిస్తూ,సమాజ సేవలో ముందున్న డాక్టర్ లకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సవ్వడి సెల్ పాయింట్ వాసు సీనియర్ జర్నలిస్టులు మోటపోతుల బాబురావు, పప్పుల.వేణుగోపాల్,పాగా యోన, మురళి,పప్పుల నాగేశ్వర రావు,అంజయ్య,రాంబాబు,రాము తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సేవలో పిట్లం వాసులు...



**పిసిడబ్ల్యూ న్యూస్/కామారెడ్డి జిల్లా:** పిట్లం వాసులు తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వారం రోజులపాటు సేవ చేయడానికి వెళ్ళినట్లు ఉప్పు చంద్రశేఖర్ తెలిపారు. ఉప్పు భారతి, గంగా సుధాకర్, గంగా ప్రేమల, గంగా ఉషారాణి, గౌర్ల ప్రవీణ , గాంధారి తాటి భావన, విజయలక్ష్మి, కంటెకర్ లావణ్య, లతా మురాకర్, ఇంద్రాణి మురాకర్లు ఉన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన అతిథి అధ్యాపకులు



**పిసిడబ్ల్యూ న్యూస్/మరిపెడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా బోధిస్తున్న 1940 మంది తమను కాంగ్రెస్ మానిఫెస్టోలోని అభయహస్తం పథకంలో పేర్కొన్న విధంగా కనసాలిడేట్ పేమెంట్ ఇచ్చి, ఆటో రెన్యువల్ చేయాలని కోరుతూ డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ అయిన డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హామీ అమలుకై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం వీరన్న తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో పి రవి, టి కేదారి, జి వెంకటరెడ్డి, కె. శ్రీనివాసు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహతో కలిసి మీటింగ్‌లో పాల్గొన్న డాక్టర్ రామకృష్ణ

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హైదరాబాద్ లో జరిగిన మాదిగ చామర్ ఇంటలెక్చువల్ మీటింగ్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ తో కలిసి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన మాదిగ చామర్ ఇంటలెక్చువల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మినిస్టర్ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



## 26 నుండి 30 వరకు సద్గురు త్యాగరాజస్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవములు





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** కాల్వ ఒడ్డు గుంటుమల్లేశ్వరస్వామి శివాలయం ప్రక్కన శృంగేరి శంకరమఠం భారతీ తీర్థ ప్రవచన మండపంలో ఈనెల 26 నుండి 30 వరకు శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజస్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవములు జరుగుతాయని శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజ స్వామి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య సంఘం సంయుక్త కార్యదర్శి షేక్ దర్గా సైదులు తెలిపారు . 26 వ తేదీ సాయంత్రం 4గం?లకు సద్గురు త్యాగరాజ స్వామి వారికి పంచామృత అభిషేకాలు , విశేష పూజా కార్యక్రమం , 5-30 ని?లకు పంచరత్న గోష్టి , శ్రీమతి మంగళంపల్లి స్వర్ణ (హైదరాబాద్) , శ్రీమతి శ్రీవల్లి (ఖమ్మం) వయోలిన్ ఆర్టిస్ట్ చే గాత్ర కచేరి , శ్రీ రాయప్రోలు సుబ్రహ్మణ్యం శర్మ (ఖమ్మం) చే మృదంగం , శ్రీ లక్ష్మీనారాయణ ( విజయవాడ ) శ్రీ వీణా ప్రసాద్ (ఖమ్మం) వారి చే రాత్రి 7 గం?లకు నాదస్వర కచేరి , నాదస్వరములు వాయించువారు విజయ్ కుమార్ , శ్రీను , దుర్గారావు లు , డోళ్ళు వాయించే బృందం శ్రీకాకుళం నుండి కె.హరి , డి.రాంబాబు లు , రాత్రి 9 గంటలకు నీరాజనం , మంగళహారతుల తో సమాప్తం అవుతుందని తెలిపారు . 27 వ తేదీ ఉ? 5-30 ని౹౹లకు సుప్రభాత సేవ , మంగళ వాయిద్యాలు , సాయంత్రం 5 గం?లకు సప్తస్వర సంగీత కళానిలయం ఖమ్మం విద్యార్థినీ విద్యార్థులచే సంగీత విభావరి , రాయప్రోలు అలేఖ్య రాత్రి 7 గం?లకు హరికథ కచేరి , హరిదాసులుగా శ్రీ రాయప్రోలు సుబ్రహ్మణ్యంశర్మ , కీబోర్డు ఆర్టిస్ట్ మొహినుద్దీన్ పాషా , మృదంగం ఆర్టిస్ట్ శ్రీ లక్ష్మీనారాయణ లు , 28 వ తేదీ ఉ? 5-30 ని?లకు సుప్రభాతసేవ , మంగళవాయిద్యాలు , అర్చన , విశేష పూజ 8 గం?ల నుండి సా? 4 గంటల వరకు సంకీర్తన గానా మృత పోటీలు . న్యాయనిర్ణేతులు గా పాడుతా తీయగా ప్రోగ్రామ్ జడ్జి రాజాబాబు , కీర్తిపురస్కారం అవార్డు గ్రహీత గొట్టుపర్తి శివాజి , వెలగపుడి రవి (సినీ మ్యూజికల్ ఆరిస్ట్ ) ల చే గెలుపొందిన వారికి 5 గం?లకు బహుమతి కార్యక్రమం , ఇందూ నృత్యాలం ఖమ్మం వారిచే 7 గం?లకు కూచిపూడి నృత్య ప్రదర్శన , రాత్రి 8:30 ని లకు నీరాజనం , మంగళహారతులు . 29వ తేదీ ఉ౹౹ 5-30 ని?లకు సుప్రభాత సేవ , మంగళ వాయిద్యాలు , విశేష పూజ , సాయంత్రం 6 గంటలకు నాదస్వర కచేరి , నాదస్వరములు హరికళ్యాణ్ , నాగభరణం , శ్రీ సాయి హనుమాన్ , డోళ్ళు వాయించే వారు శబరీష్ , నాగేందర్ లు , రాత్రి 8-30 గం?లకు నీరాజనాలు , మంగళహాతరులు . 30వ తేదీ ఉ౹౹ 5 గం?లకు సుప్రభాత సేవ , 6గం౹౹లకు శోభాయాత్రలో భాగంగా చెన్నకేశవ స్వామి సేవా కార్యక్రమం . 7 గం?లకు శోభాయాత్ర ప్రారంభం , మంగళ వాయిద్యాలు , రసూల్ మ్యూజికల్ బ్యాండ్ పార్టీ వారు , మల్లన్నపాలెం. కోలాట బృందాలు , దేవతామూర్తుల వేషధారణలు మరియు ప్రముఖ గాయని గాయకులచే గానామృతం . మధ్యాహ్నం 12 గం?లకు నాదస్వర కచేరి , నాదస్వరములు దుర్గాప్రసాద్ , రాందుర్గా ప్రసాద్ , పవన్ . డోళ్ళు వాయించు వారు రామవరపు సుధాకర్ , శ్రీను . సాయంత్రం 3 గం?లకు గొప్ప నాదస్వర కచేరి , నాదస్వరములు కనపర్తి పీరయ్య , యాకూబ్ సాహెబ్ , ఆరేపల్లి నాగరాజు . డోళ్ళు వాయించు వారు వై.యల్. శ్రీనివాస్ , శ్రీ కె. గోవిందరావు లు . రాత్రి 8-30గం.లకు ముగింపు కార్యక్రమాలు నీరాజనాలు , మంగళహారతులు

## 7వ డివిజన్‌లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హన్మకొండ 7వ డివిజన్ లోని కంచరకుంటలో 65 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనుల అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ లు శంఖుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 7వ డివిజన్ లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం నాకు చాలా సంతోషకరమని, అలాగే డివిజన్ లో అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, డివిజన్ అభివృద్ధి ఏకైక లక్ష్యమని, 7వ డివిజన్ ని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని, అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, ఎం.పి ఆనంద్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, మంద రాకేశ్, నాగ సోమేశ్వర్ రావు, దినేష్, తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య**

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** రాష్ట్రంలో గత 22 సంవత్సరాలుగా 2200 మంది, టీఎస్ ఎన్పీడీసీఎల్ 750 మందిగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య అధికారులను కోరారు. విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశానికి మంగళవారం ఖమ్మం వచ్చిన టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని యూనియన్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్తికేయ మిశ్రా సిఎండిగా పనిచేసిన రోజుల్లో మీటర్ రీడింగ్ కార్మికులకు యాజమాన్యం ద్వారా పిఎఫ్, ఈఎస్ఐ కల్పించారని, మరలా పిఎఫ్, ఈఎస్ఐ విధానాలను అమలుచేసి ఆదుకోవాలని కోరారు. నెలలో 15 రోజులు మాత్రమే పనిదినాలు కల్పిస్తున్నారని, యాజమాన్యం నెల రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు. ఫీసురేటు విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్మికులలో ఐటిఐ పూర్తి చేసిన వారికి సబ్ స్టేషన్లో ఆపరేటర్ పోస్టులు కల్పించాలని, జూనియర్ లైన్మెన్ నోటిఫికేషన్లలో 20శాతం వెయిటేజ్ ఇవ్వాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెలిసేటి రాజా, కందుల మల్లేశ్వరరావు, చావా అనిల్, సిహెచ్ నాగేశ్వరావు, జి రాజశేఖర్, టి సుధాకర్, లింగేశ్వర్, రమణ, నరేష్, రాజేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో ఆరోగ్యంతోపాటు మెదడు చురుకుగా పనిచేస్తుంది..

**- సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/సుల్తానాబాద్:** ఆన్యుయల్ స్పోర్ట్స్ డే సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఒక్క చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం కరస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో ఆన్యుయల్ స్పోర్ట్స్ డే ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముందుగా ఒలంపిక్ టార్చ్ ని వెలిగించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఇట్టి క్రీడలు రెండు రోజుల పాటు నిర్వహిస్తారని, అనంతరం జరుగ బోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి పాలైన వారు తమ గెలుపుకు తొలి మెట్టుగా భావించి ముందుకు వెళ్లాలని, అందులోనే క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ వినయ్,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్,రాకేష్‌లతోపాటు అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కనుకులలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్ అందజేత...



**పీసీడబ్ల్యూ న్యూస్/సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన సురువు శ్రీలత అనే మహిళ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో గత మూడు సంవత్సరాల క్రితం 12వేల తో ప్రీమియం చెల్లించారు. ఈమె కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ప్రీమియం చెల్లించినటువంటి మృతురాలి నామినీ కుమార్తె కి గౌతమి కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు బుధవారము రోజున వారి కుటుంబానికి సహజ మరణానికి గాను ఒక లక్ష 76 వేల రూపాయలు చెక్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్ల సురేష్ మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీదిన పడకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత లో భాగంగా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ, బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు, తనకు ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్‌పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించుకోవాలనితెలిపారు.కంపెనీ ఏజీఎం సురేష్, డీఎం చందా సతీష్, మేనేజర్ గుర్రం శివకుమార్, కంపెనీ ఎక్సక్యూటివ్స్, అనిల్, శివ, ప్రశాంత్, కనుకుల గ్రామ సర్పంచ్ పోలు అంజయ్య, వార్డ్ మెంబెర్స్ గరిగంటి కుమార్, వడ్లకొండ సతీష్,కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ గుజ్జు బుచ్చరావు కర్రే కుమారస్వామి,ఓజ్జా శ్రీనివాస్, వివేక్ , జంగం శ్యామ్,బాలే శివప్రసాద్, అమ్ముల రమేష్, దూడం సతీష్, గరిగంటి సుమలత. సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య, మహిపాల్ రెడ్డి, గరిగంటి కుమార్ బాబు పాసేడ్ల రమేష్,బండ రాజు, యండి షబ్బీర్, తడిగోపుల శ్రీనివాస్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**




**పిసిడబ్ల్యూ ప్రతినిధి/ఇల్లందు:** స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథుల హాజరై మాట్లాడుతూ బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉచిత నిర్బంధ విద్య పెంపొందించుకోవాలని,చిన్న వయసులో బాల్యవివాహాలు గురికాకుండా చూసుకోవాలని,అదే విధంగా విద్యను అభ్యసించే చోట ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, ప్రయాణం చేసేటప్పుడు అపరిచిత వ్యక్తుల వల్ల అప్రమత్తంగా ఉండాలని, రాజ్యాంగం కల్పించిన బాలిక హక్కులను సద్వినియోగం చేసుకొని, వినియోగించుకోవాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఇల్లందు బార్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్ , జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్,ట్రెజరర్ కాంపల్లి ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్, మరియు బోధన ,బోధనేతర సిబ్బంది,విద్యార్థినిలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు జాతీయస్థాయి క్యాట్ పోటీ పరీక్షలలో ప్రభంజనాన్ని సృష్టించారని ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ అన్నారు. బుధవారం క్యాట్ పోటీ పరీక్షలలో ప్రభంజనాన్ని సృష్టించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మురళీమోహన్ మాట్లాడుతూ.. ఆరుగురు విద్యార్థులు క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ తీసుకోవడం జరిగిందన్నారు. 118 మందికి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ రావడం జరిగిందన్నారు. 7వ తరగతి విద్యార్థులు సమ్మెట ఉజ్వలసింహ, కొండపనేని నిహంత్ , బానోతు లోక్షిత్, అలాగే 9వ తరగతి విద్యార్థులు ఆమెడ వినీల, బానోతు యశస్విని, 6వ తరగతి నుండి జంగం ఆరాధ్య క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ గెలుచుకోవడం జరిగిందన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఇటు పోటి పరీక్షలలోనూ, ఆటా పాటలలోను విజయాలు సాధించడం సునాయాసంగా జరుగుతుందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల కరికులం ఇన్ని విజయాలకు కారణమని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, డీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ నుంచి ఖమ్మం నగరానికి విచ్చేసిన ఆయనకు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు.డప్పులు, తీన్మార్ బ్యాండ్, నెత్తిమీద బిందెలతో లంబాడీ మహిళల నృత్యాలతో,టపాకాయలు కాల్చుతూ ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఖమ్మం, కొత్తగూడెం,వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి బంధుమిత్రులు,మున్నూరుకాపు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు.ఎంపీ వద్దిరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గజమాలలు,పూలదండలు, పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో ఆత్మీయ సత్కారం చేశారు.ఎంపీ రవిచంద్ర గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మానసభ మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది.జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నాయకులు రామనారాయణ, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఎంపీ వద్దిరాజుకు తమ శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ వద్దిరాజు లంబాడీ మహిళలతో కలిసి ఆడిపాడి సభికులను మరింత ఉత్సాహపర్చారు.ఎంపీ రవిచంద్ర సన్మానసభకు లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, కొత్తగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ,పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ, దిండిగల రాజేందర్,ఎడవల్లి కృష్ణ,ఉప్పల వెంకటరమణ,శీలంశెట్టి వీరభద్రం,కాపు కృష్ణ,రాపర్తి శరత్, లింగాల రవికుమార్,తోట రామారావులు హాజరై శుభాకాంక్షలు చెప్పారు.కార్పోరేటర్స్ శీలంశెట్టి రమ,గోళ్ల చంద్రకళల ఆధ్వర్యాన మహిళలు ఎంపీ రవిచంద్రను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




ఎంపీ వద్దిరాజు చేత రవన్న యువసేన,రవన్న సేవా సమితి సభ్యులు భారీ కేక్స్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకుని, హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజు జన్మదినం సందర్భంగా యువత,అభిమానులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసం,ఆ చుట్టుపక్కల, ఖమ్మం బురహాన్ పురం, దాని పరిసరాలలో హోర్డింగులు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఎంపీ రవిచంద్రకు స్వాగతం పలుకుతూ అభిమానులు పూలుజల్లుతూ"జై రవన్న జైజై రవన్న","వర్ధిల్లాలి వర్ధిల్లాలి రవిచంద్రన్న నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వేములపల్లి వెంకటేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త పీ.ఉషాకిరణ్ కుమార్,కో-ఆపరేటీవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ నాయకులు కనకం జనార్ధన్,బోజెడ్ల ప్రభాకర్,యూనియన్ బ్యాంక్ ఏజీఎం జేవీరావు,మేనేజర్ వినోద్,ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చిన్ని కృష్ణారావు,జనరల్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, వంగవీటి మోహనరంగా అభిమాన సంఘం అధ్యక్షుడు కేతినేడి భాస్కర కుమార్, నందమూరి బాలకృష్ణ యువసేన అధ్యక్షులు నల్లమల రంజిత్, కార్యదర్శి సతీష్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బాధ్యులు శ్రీధర్,భాస్కర్, ప్రముఖ కరాటే మాస్టర్ జల్లెల శ్రీనివాసరావు,మున్నూరుకాపు ప్రముఖులు ఆళ్ల కృష్ణ,మేకల భిక్షమయ్య, కనిశెట్టి విజయ్ కుమార్,పొన్నం వెంకటేశ్వర్లు,మదూరి పూర్ణ, వల్లాల ప్రసాదరావు, గోపాలరావు ఉపాధ్యాయుల సూర్య ప్రకాశరావు,మూలగుండ్ల శ్రీహరి,వెల్మినేటి రమేష్,మాదంశెట్టి వీరన్న,డేగల రమేష్,తీగల విజయ్,రాపర్తి రాజా,వెంపటి ఉపేందర్, మాటేటి రవి, నాగసాయి రాజశేఖర్,గొట్టం శ్రీనివాస్ తదితరులు ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు చెప్పారు.యూత్ లీడర్స్ పాల్వంచ రాజేష్,గౌరిశెట్టి వినోద్,సుంకర చిరంజీవి, నానబాల హరీష్,ఆకుల సాయి,బోయిన కార్తీక్,భానుప్రతాప్, ఆకుల వినయ్,గుమ్మడెల్లి హరీష్, తుపాకుల సాయి తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ వద్దిరాజు జన్మదినం సందర్భంగా ఆయన క్యాంప్ ఆఫీస్ వద్ద సుమారు 5మంది భోజనాలు చేశారు.ఖమ్మం జహీర్ పురా ఎస్టీ కాలనీ 32వ డివిజన్ లో ఎంపీ వద్దిరాజు చిరకాల అభిమాని ధోన్వాన్ అరుణ్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.మానసిక వికలాంగులైన పలువురు బాలబాలికలు ఎంపీ రవిచంద్రను కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

---

# కాజీపేటలో.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని వెంటనే నెలకొల్పాలి

**- హన్మకొండ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్**

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:**కాజీపేటలో రైల్వే కార్మికులకు అప్గ్రేడెడ్ రైల్వే పాలీ క్లినిక్ నూతన ఆసుపత్రిని ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజా ప్రతినిధి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రోటోకాల్ సమాచారం ఇవ్వకపోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ లో ఏపీ- 2014 రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని, వెంటనే ఏర్పాటు చేయుట, ప్రత్యేక కాజీపేట రైల్వే డివిజన్ కేంద్రం మరియు రైల్వే పరిశ్రమల ఏర్పాటు, పలు సమస్యల పై అభివృద్ధి గురించి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014 లో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో వెంటనే నెలకొల్పాలని, కాజీపేట రైల్వే జంక్షన్‌ను ప్రత్యేక రైల్వే డివిజన్ కేంద్రం చేయాలని, కాజీపేట జంక్షన్‌లో రైల్వే గూడ్స్ షెడ్ ఏర్పాటు చేయాలని, కాజీపేట రైల్వేస్టేషన్‌లో ప్లాట్ ఫామ్ లను పెంచాలని, కాజీపేట రైల్వే స్టేషన్ లో అసంపూర్తిగా ఉన్న ఎస్కలేటర్లను వెంటనే పూర్తి చేయాలనీ కోరుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాజీపేట రైల్వే జంక్షన్‌కు రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేరు యూనిట్ మంజూరు చేశారని, ఏపీ 2014 రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని, బిజెపి మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. నాడు కాజీపేట రైల్వే జంక్షన్ కళకళలాడేదని, నేడు కాజీపే ట రైల్వే ప్రాంతమంతా నాటికల తప్పిందని, కాజీపేటలో రైల్వే పాఠశాలను,రైల్వే జూనియర్ కాలేజీ లను మూసివేసి నేడు ఎడారిగా మార్చారని దుయ్యబట్టారు.



వెంటనే కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, కాజీపేట రైల్వే జంక్షన్ ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు వారధిగా ఉన్న కాజీపేటను రైల్వే ప్రత్యేక డివిజన్ కేంద్రం చేయాలని, స్థానిక డిమాండ్ ను కొందరు వలస అధికారులు కుట్రలతో కాజీపేట రైల్వేలో పలు విభాగాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా క్రూ కంట్రోల్, పలు విభాగాలను తరలించే ప్రయత్నం జరిగిందని, కాజీపేట రైల్వే జంక్షన్ నిర్వీర్యం చేయకుండా తగు అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నామని, కాజీపేటలో ఏపీ రాష్ట్ర విభజన చట్టం 2014లో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వెంటనే నెలకొల్పాలని, కాజీపేటను ప్రత్యేక రైల్వే డివిజన్ కేంద్రం చేయాలి. కాజీపేట ఫాతిమా నగర్ నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జి రైల్వే ట్రాక్ పైన వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని,కాజీపేట బోడగుట్టకు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని, కాజీపేట వెంకటాద్రి నగర్ నుండి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న రైల్వే స్థలంలో రైల్వే ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీ క్రింద షాపింగ్ కాంప్లెక్స్‌లను బాపూజీ నగర్ డీజిల్ కాలనీ వరకు నిర్మించాలని, కాజీపేట టౌన్ స్టేషన్‌లో నవజీవన్, జనత ఎక్స్ప్రెస్ లకు హోల్టింగ్ ఇవ్వాలని, కాజీపేట రైల్వే జంక్షన్ లో ప్లాట్ఫాములను పెంచి కాజీపేట నుండి కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్ తదితర జిల్లాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలికాజీపేట రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అసంపూర్తిగా ఉన్న ఎస్కలేటర్ సౌకర్యాన్ని పూర్తి చేయాలని,కాజీపేటలో రైల్వే గూడ్స్ షెడ్ ఏర్పాటు చేయాలికాజీపేటలో సెంట్రల్ సిలబస్ ప్రవేశ పెడుతూ రైల్వే కార్మికుల పిల్లలకు మరియు జూనియర్ డిగ్రీ కాలేజ్ లను ఏర్పాటు చేయాలనిహన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

---

# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలకు వేళాయే...

**- 31తో ముగియనున్న పాలకవర్గాల గడువు.. - ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం.. - పోటీకి సిద్ధమౌతున్న నాయకులు.. - ఎన్నికల షెడ్యూల్ కోసం ఎదురుచూపులు..**

**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ ప్రతినిధి:** మొన్నటి వరకు గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల హడావిడిలో మునిగితేలిన నాయకులకు ఇప్పుడు పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం కానుంది. ఈఏడాది జనవరి 31తో సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను టీ పోల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించింది. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలవారీగా అమల్లో ఉన్న రిజర్వేషన్ల వివరాలను జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సేకరించింది. ఓటర్ల జాబితాను వార్డుల వారీగా విభజించి అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను ప్రకటించనుంది. కాగా, ఎన్నికల ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేసేందుకు ఎన్నికల సంఘం తగిన చర్యలు చేపట్టింది. నడి కూడమండలంలో మొత్తం 12 గ్రామపంచాయితీలు, ఉండగా.. వీటికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో సర్పంచ్ పదవి ఆశించిన నాయకులు తమ పంచాయతీ, వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికల్లో బిజీ బిజీగా ఉన్న నాయకులు ఇక నుంచి పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమయం రోజురోజుకూ దగ్గర పడుతుండడంతో ఏ క్షణంలోనైనా స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందోననే చర్చల్లో మునిగిపోయారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కువ శాతం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉండగా.. ఇప్పుడు రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెసలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు ఇప్పటి నుంచే యువతను మచ్చిక చేసుకోవడానికి విందులు ఏర్పాటు చేస్తున్నారు. వరుసపెట్టి ఆప్యాయంగా పలకరింపులు మొదలెట్టారు. కొన్ని గ్రామ పంచాయతీలైన నడికూడ, వరికోల్, నార్లాపూర్, కంటాత్మకూర్, పులిగిల్ల, కౌకొండ, ముస్తాలపల్లి, వంటి గ్రామాల్లో మాత్రం ఓటుకు రూ. రెండు నుండి మూడు వేలు కూడా ఇవ్వడానికి నాయకులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# గురుకులాల భద్రత మన బాధ్యత

**- టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్(ప్రభు)**

**పిసిడబ్ల్యూ న్యూస్/మంచిర్యాల:** గురుకులాల భద్రత మన తల్లిదండ్రుల బాధ్యతని,టిజిపిఏ సామాజిక సమస్యలపై పోరాటం చేస్తుందనిరాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు.బుధవారం పట్టణంలోని శ్రీ మంజనాథ గార్డెన్స్ లో జరిగిన టి.జి.పి.ఏ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చదివే బిడ్డలకు మెరుగైన విద్య,ఆరోగ్యము,మౌలిక వసతులు,నూతన భవముల నిర్మాణం కొరకై ముందడుగు వేస్తు వస్తున్న టి జి పి ఏ సంఘంను బలోపేతం చేస్తూ గురుకులాల్లో చదువుకునే మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి,సామాజిక సమస్యలపై,తెలంగాణ ప్రభుత్వం గురుకులాల అధికారుల అనుసందానంతో ముందుకు సాగుతూ పని చేస్తామని అన్నారు. తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మంచిర్యాల,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జీ ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ ఎన్నికున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు అభినందించి నియామక ఉత్తర్వులను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మంచిర్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ,జనరల్ గురుకులాల పేరెంట్స్ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు,రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఉప్పులేటి గోపిక నరేశ్,రాష్ట్ర సెక్యూరిటి పోర్స్ కన్వీనర్ డి ఎస్ నందం,సెక్యూరిటి పోర్స్ సభ్యులు ఎల్కపెల్లి అనీల్ లు పాల్గొన్నారు.

**టిజిపిఏ మంచిర్యాల జిల్లా నూతన కమిటి ఎన్నిక**

జిల్లా అధ్యక్షులుగా గరిసే రవీందర్,ప్రధానకార్యదర్శిగా బియ్యాల ఉపేందర్,ఉపాధ్యక్షులుగా కొండ సతీష్,బొల్లం పవన్ కుమార్,కోశాధికారిగా సాగే పోచయ్య,సంయుక్త కార్యదర్శులుగా గడ్డి శంకర్,శంకరీ జ్యోతి,దుర్గం లావణ్య,రామగిరి స్వామిలు కార్యనిర్వహక కార్యదర్శులుగా అయిల్ల లక్ష్మణ్,సానగొండ సంపత్,మినుముల జనార్ధన్‌లు ఎన్నికయ్యారు.



## ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్స్‌లో ఐపీఎస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్




**పిసిడబ్ల్యూ న్యూస్/సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభలో ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆంగ్ల భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, పలు పోటీ పరీక్షల విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎస్ఓఎఫ్ వారు నిర్వహింపబడిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ఐపీఎస్ పాఠశాలకు చెందినటువంటి ఏం సంచిత్ 1వ తరగతి, ఆర్ విష్ణువర్ధన్ 2వ తరగతి, ఎం సిరి చందన 6వ తరగతి,పి విజ్ఞశ్రీ 7వ తరగతి, బి శ్రీనిధి 10వ తరగతి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సెన్స్, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాజీపేట అప్‌గ్రేడ్ రైల్వే పాలీ క్లినిక్ కొత్త ఆసుపత్రిని ప్రారంభించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్




**పిసిడబ్ల్యూ న్యూస్/హన్మకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ జిల్లా కాజీపేటలో రైల్వే ఉద్యోగుల కోసం నూతన ఆసుపత్రి అధునాతన రైల్వే పాలీ క్లినిక్ ను ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అంతకు ముందు కాజీపేట రైల్వే స్టేషన్ లోని ప్లాట్ ఫారమ్‌పై నడిచి రైల్వే పరిశ్రమల నూతనంగా నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ బ్రటిష్ కుమార్ జైన్, రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ ఎంఎస్ డాక్టర్ నిరంజన్, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ సంధ్యారాణి, కార్మిక సంఘాల నాయకులు కాల్వ శ్రీనివాస్, దేవులపల్లి రాఘవేంద్ర, జానీ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన ముంగిమడుగు చెక్ డ్యాం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



**పిసిడబ్ల్యూ న్యూస్/నర్సింహులపేట:** మండలంలో ముంగిమడుగు గ్రామపంచాయతీ పరిధిలో చెక్ డ్యాం విరిగి ధ్వంసం కాగా ఉన్నతాధికారులతో కలిసి స్వయంగా చెక్ డ్యాం ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రామచంద్రునాయక్ స్థానిక రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుడుచేపట్ట వలసిన చర్యల గురించి సంబందిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడ డు సమస్యలు పరిష్కారిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను తీసుకొని వెళ్ళి సర్వతోముఖాభివృద్ధికి బాధ్యతగా పనిచేస్తా అన్నాడు.

## అక్రమంగా మొరం తరలింపు



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** ఆత్మకూరు మండలం కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారికి అనుకోని ఉన్నా కటాక్షపూర్ చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ పనుల పేరుతో ఓ గుత్తేదారుడు అక్రమంగా మొరం తరలిస్తున్నాడని గ్రామస్థులు, ప్రజా ప్రతినిధిలు, వార్డ్ సభ్యుడు కుడతల రమేష్ ఆరోపించారు... మైనింగ్, ఇరిగేషన్ అధికారుల అనుమతులు లేకుండా మొరం తరలించడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు చేతి వాటం చూపి గుత్తేదారుడికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవో వీడ్కోలు



**పిసిడబ్ల్యూ న్యూస్/శాయంపేట ప్రతినిధి:** శాయంపేట మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్లిన ఆమంచ క్రిష్ణమూర్తికి బధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు క్రిష్ణమూర్తి సేవలను కొనియాడుతూ, విధులలో భాగంగా ఆయనతో తమకున్న అనుబంధం గురించి సమావేశంలో పంచుకున్నారు. ఆ కార్యక్రమంలోసర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు ఎడ్ల దొంగలు అరెస్ట్, రిమాండ్కు తరలింపు



**పిసిడబ్ల్యూ న్యూస్/శాయంపేట ప్రతినిధి:** పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎడ్ల దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి, రిమాండకు తరలించినట్లు సీఐ మల్లేష్ ఎస్సై దేవేందర్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ పరకాల పట్టణానికి చెందిన మోరె సాయికుమార్, ఎండీ అనీఫ్ అనే ఇద్దరు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడేవారని, ఈ నేపథ్యంలో జైలు జీవితం కూడా అనుభవించినట్లు తెలిపారు. ఈ క్రమంలో సాయికుమార్ దామెర మండలం దుర్గంపేట గ్రామంలో కెనాల్పై కట్టేసిన ఎద్దు దొంగిలించారని అదేవిధంగా మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన బుట్టి చంద్రమోహన్, మాందారిపేట గ్రామానికి చెందిన భారత బిక్షపతిల ఎడ్లను దొంగిలించారని పేర్కొన్నారు. బాదితుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి, సీసీ కెమెరాల ద్వారా దొంగలను గుర్తించి ఆరెస్ట్ చేసి, రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/టేక్మాల్ :** టేక్మాల్ గ్రామానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత చింత రమేష్. ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవలే న్యూఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారి చేతుల మీదుగా 2023 కు గాను అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఓ కార్యక్రమంలో కవి రచయిత. ప్రముఖ ప్రజా వాగ్గేయ కారులు జయరాజు చింత రమేష్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్ సమాజానికి విలువైన సేవలను అందించడం అభినందనీయం అన్నారు. చింత రమేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అభినందించిన కవి రచయిత కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## అన్నారం గ్రామంలో కుర్చీల వితరణ...

**పిసిడబ్ల్యూ న్యూస్/కామారెడ్డి జిల్లా:** పిట్లం మండలం అన్నారంకలాన్ గ్రామంలో గల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంకు ఐదు కుర్చీలు అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్వి కిషన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కేంద్రం వల్ల అందరికి ఆరోగ్యం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కొశాదికారి కాశిరెడ్డి,సభ్యుడు బెజుగం చంద్ర శేకర్,హెల్త్ అసిస్టెంట్ విజయకుమార్,స్వప్న, ఎఎన్ఏం సత్యవతి,ఆశావర్కర్,శశికళలున్నారు.




# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**- విగ్రహావిష్కరణకు అందరూ తరలి రావాలి**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని హనుమకొండ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా బాలసముద్రం రోడ్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సుర్జిత్ నగర్ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారు ఉపేందర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీన 31 వ డివిజన్ న్యూ శాంపేటలో గల సుర్జీత్ నగర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని,అతని గొప్పతనం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు.దూర దృష్టి గల నాయకుడు మాత్రమే కాదని తాను సంఘసంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త మరియు పండితుడు కూడా అని అన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అందరికీ సామాజిక న్యాయం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత వంటి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందుకోసం ఏప్రిల్ 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శాయంపేట 31 వ డివిజన్ సుర్జీత్ నగర్ లో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సుజిత్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాబోయే తరాలకు స్ఫూర్తిగా ఉండడం కోసం,భావితరాల భవిష్యత్తు కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్,బిఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, జోరిక రమేష్, అనిల్,పరుశురాం,జానకి రాములు,సురావు కృష్ణ,శ్రీధర్, ఎర్ర చంద్రమౌళి, స్వామి, మల్లేశం రఘు,భాగ్యలక్ష్మి,కనకరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కులకై పోరాడాలి

**పిసిడబ్లు న్యూస్ ప్రతినిధి/ న్యాయవిభాగం హనుమకొండ:** బాలికల దినోత్సవం' సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాలను అనుసరించి, డిప్యూటీ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ వరంగల్ ఆర్. సురేష్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శంభునిపేట్ లో బాలికలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాది ఆర్.సురేష్ మాట్లాడుతూ "సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి బాలికా దినోత్సవం జరుపుకుంటారు. అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంఘిక వివక్ష, దోపిడీని తొలగించడం చాలా అవసరం అని పేర్కొన్నారు.బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేయడమేకాకుండా, ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతుంది అని తెలిపారు. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడం వలన మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతోంది అని తెలిపారు.ఈ సందర్భంగా బాలికలపై జరుగుతున్న దోపిడీ, అసమానతలు, అత్యాచారాల పట్ల లఘు చిత్రాలను ప్రదర్శించి,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూపరింటెండెంట్ పి.ప్రేమ్ సాగర్, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ టి.నీలిమాదేవి, అధ్యాపక సిబ్బంది సుమారు 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

**- ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం - ఉత్తమ ఫలితాలు సాధించే పది, ఇంటర్ బాలికలకు లక్ష చొప్పున నగదు ప్రోత్సాహం - పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేసి భవిష్యత్ దిశా నిర్దేశం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటి) ఆడిటోరియంలో నిర్వహించి న వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు లక్ష్య సాధనలో అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి వస్తుందని అయితే వాటిని సవాల్ గా స్వీకరించి అవరోధాలను అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే వారికి తన జీతంలో చెరొక రూ.లక్ష రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందిస్తానాని హామీ ఇచ్చారు.బాలికా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా నిరంతర వారి సంక్షేమం రక్షణ కోసం ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఎప్పటికప్పుడు బాలిక సాధికారత కోసం కృషి చేసినప్పుడే బాలికల జీవితాల్లో నిజమైన ఆనందం కనపడుతుందని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ మాట్లాడుతూ..జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి మండలాలు గ్రామాలల్లో కమిటీలను బలోపేతం చేసి బాలల న్యాయ చట్టం మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై గ్రామీణ పట్టణ మండల జిల్లా స్థాయిలో వివిధ రూపాలలో అవగాహన కల్పిస్తున్నామని పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించి బాలిక సంరక్షణ కోసం కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో బాలసదనం, రీచ్ సంస్థల బాలికలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కాగా జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనపరచిన వివిధ కస్తూర్బా బాలికల పాఠశాల ఐదుగురు విద్యార్థినులకు, మరియు మహిళా శిశు, బాలికా సాధికారత కోసం కృషి చేసిన మహిళా అధికారులు, అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసి మెంబర్ ఈవీ శ్రీనివాస రావు, స్థానిక కార్పొరేటర్లు మామిడాల రాజు, మానస రాంప్రసాద్, సిడిపివో స్వరూప, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ డి కళ్యాణి, డీసిపివో పి సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్. సీనియర్ సహాయకులు వి వెంకట్ రామ్,స్వర్ణ, లావణ్య, మాధవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, శిరీష, కవిత, రాజ్యలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, సఖి, మరియు వివిధ శాఖల అధికారులు,అంగన్వాడి టీచర్లు, సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గిరిజన ఆశ్రమ పాఠశాల, పింగిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ అందించాలి



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని సుంకేట్ గ్రామంలో బుధవారం రోజున 10 గంటలకు వికాసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుంకేట్ గ్రామ ఎం.పీ.టీ.సీ. ఒడ్డం ప్రసాద్. సుంకేట్ గ్రామ సర్పంచ్ కొదారి శ్రీనివాస్. ఉప సర్పంచ్ నర్సారెడ్డి.గ్రామ విడిసి సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మోర్తాడ్ మండల జడ్పిటిసి బద్దం రవి. మోర్తాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది. ఆశ వర్కర్లు అధికారులు.భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం మూలంగా పథకాలన్నీ నీరుగారి పోతున్నాయి అన్న ఉద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎం.పీ.టీ.సీ. ఒడ్డం ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అధికారులు ఒక్కొక్క పథకానికి సవి వివరంగా వివరించి తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ సందేశాన్ని ఎల్.ఇ.డి ద్వారా చుపించారు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాలతో లబ్ధి పొందాలని సూచించారు. ప్రధానమంత్రి పథకాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జడ్పిటిసి బద్దం సర్పంచ్ కడారి శ్రీనివాస్. ఎంపీటీసీ ఒడ్డం ప్రసాద్ మోర్తాడ్ ఎంపీడివో శ్రీనివాస్ రెడ్డి. బ్యాంక్ మేనేజర్ ఆయా శాఖల అధికారులు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిధులు పొందాలంటే ప్రతి ఒక్కరు జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తీసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు తో బ్యాంకు ఖాతాలకు లింక్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్డులు పొంది,ప్రైవేటు అసుపత్రుల్లో 5 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చులు పొందవచ్చన్నారు. ఇండ్లు లేని వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి బీమా, కిసాన్ సమ్మాన్ నిధి,తదితర పథకాలను వివరించారు. స్వయం ఉపాధి కోసం రుణాలు పొందాలని, ముద్ర లోన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేడు ప్రపంచ దేశాలకు భారత్ విశ్వగురువు పాత్ర పోషించే స్థాయికి ఎదిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ అధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అయన కొనియాడారు. వరి పంట, ఇతర పంటలకు రసాయనాలు పిచికారి చేయడానికి డ్రోన్ మిషన్ ద్వారా తక్కువ ఖర్చుతోఎక్కువ ఎకరాలు పిచికారి చేసి అధిక లాభాలు ఉండవచ్చని, డ్రోన్ ద్వారా పొలములో పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు.బేటి బచావో బేటి పడావో, మహిళల సాధికారతపై భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దరిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు బియ్యం ముద్ర యోజన పథకం కింద మొత్తం 61 లక్షల పైగా ముద్ర లోన్లు ఇందులో మహిళలకు 58 శాతం ఇచ్చారు, సుకన్య సమృద్ధి యోజన, బాలికల పేరిట 12 లక్షల ఖాతాలు ప్రారంభించారు. సరైన పౌష్టికాతతో దేశానికి వెలుగు పోషకాహారం కింద 22 లక్షల పైగా మందికి మహిళలకు బాలలకు ప్రయోజనం కలిగించారు, రైతు సంక్షేమ భరోసానికి పీ.ఎం. కిసాన్ దేశంలో తొలిసారిగా ఏడాదికి 6000 వంతు న ప్రత్యక్షంగా ఆదాయ మద్దతు సాయం అందించారు. పి.ఎం. కిసాన్ పథకం కింద 38 లక్షల మందికి రైతులకు తొమ్మిది కోట్ల మేర ప్రయోజనం కలిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం–6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బుధవారంజనవరి 25 తేదీన జరగనున్న 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు, 18 ఏళ్లు నిండిన వారికి హనుమకొండ అంబేద్కర్ సర్కిల్, నక్కలగుట్ట, హనుమకొండ చౌరస్తా ప్రాంతాల్లో వాల్ పెయింటింగ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఓటరు అవగాహన, భారతదేశంలో ఎన్నికలు ( ఓటర్ అవేర్నెస్ అండ్ ఎలక్షన్స్ ఇన్ ఇండియా ) అనే ఇతివృత్తంపై విద్యార్థులు, 18 ఏళ్లు నిండిన వారికి వాల్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు, ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు వేసే విధానం, భారత ఎన్నికల విధానం, తదితర వివరాలను తెలిపే విధంగా విద్యార్థులు గోడలపై అందమైన చిత్రాలను చిత్రీకరించారు. విద్యార్థులు వేసిన చిత్రాలను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, స్వీప్ నోడల్ అధికారి హరి ప్రసాద్, ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు చేర్పుల కోసం ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఓటును మార్చుకోవాలన్నా, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే ఫారం 8 ద్వారా సవరించుకోవచ్చని అన్నారు. విద్యార్థులు వేసిన చిత్రాలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసేందుకు బుధవారం సాయంత్రం నిర్ణేతల బృంద సభ్యులు డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, మైనారిటీ వెల్ఫేర్ డిడి మేన శ్రీను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత పరిశీలించారు. ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి బహుమతులను అందజేయనున్నారు.

# తప్పుడు విమర్శలు మానుకోవాలి ఎంతో శ్రద్ధతో నాణ్యతతో వేగవంతంగా మేడారం జాతర పనులు

**- ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్**



**పిసిడబ్ల్యూ న్యూస్/ములుగు:** ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి చేసిన విమర్శ పై ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని సూచన చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసియా లోనే అతి పెద్ద జాతర తెలంగాణ కుంభమేళా గా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క , సరళమ్మ ల జాతర పై గత ప్రభుత్వం లోనే నశిరక పనులు చేపించి ప్రజలకు ఇబ్బంది కలిగేలా చిన్నచూపు చూశారు. అని, కాంగ్రెస్ ప్రభుత్వం లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క పర్యవేక్షణ లో ఎప్పటికప్పుడు రివ్యూ మీటింగ్లతో, అధికారులను అప్రమత్తం చేస్తూ జాతర పనులలో ఏ చిన్న పొరపాటు చేసినా కూడా ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని, , జాతరకు వచ్చే భక్తులకు ఏ లోటు పాటు లేకుండా ప్రభుత్వం సమీక్షిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వం మేడార సమ్మక్క సారక్క జాతరకు మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించిందని తెలియజేసారు.